# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 10 | మే | 2025 | పేజీలు: 4




## నూతన డీఎస్పీగా చార్జ్ తీసుకున్న బసిరెడ్డి విట్టల్ రెడ్డి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 09. కామారెడ్డి జిల్లా బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ గౌడ్ బదిలి అయ్యారు నూతన డీఎస్పీ గా బసిరెడ్డి విఠల్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు నల్గొండ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నుండి బాన్సువాడ కు వచ్చారు యువత చేడుఅలవట్లకు పడకుండ చదువు పై దృష్టి పెట్టాలని డీఎస్పీ సూచించారు ట్రిబుల్ రైడింగ్,హెల్మెట్ లేకుండ డ్రైవింగ్ చెయ్యావద్దని అన్నారు ఎవరైన నియమ నిబంధనలు ను అతిక్రమిస్తే కటీన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు డిఎస్పీ.

## 'భూభారతి' దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో

# సమగ్ర విచారణ జరపాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**ఆర్మూర్,మే 09 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాతిపాదికన నిజామాబాద్ జిల్లా మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో నిర్వహించిన రైతు సదస్సుల సందర్భంగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు. శుక్రవారం ఆర్మూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశమై భూభారతి దరఖాస్తుల పరిశీలన, విచారణ అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 5 నుండి 8వ తేదీ వరకు మెండోరా మండలంలోని 8 రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన సదస్సుల సందర్భంగా 706 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని హితవు పలికారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని అన్నారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులో వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అందులోనూ పైలట్ ప్రాతిపదికన నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కావడం వల్ల అందరి దృష్టి కేంద్రీకృతం అయి ఉంటుందని, ఏ చిన్న అవకతవకలకు తావు కల్పించినా ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హితవు పలికారు. కావాలని తప్పిదాలకు తావు కల్పిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తును ఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకు వెళ్లే పరిస్థితి ఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలి కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో ..మిగతా 3లో

## మహిళల ఆర్థిక అభివృద్ధికి

# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ




3

## హత్య చేసిన నిందితునికి

# జీవిత ఖైదు

### 2000/- రూపాయల జరిమాన విధింపు

#### అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ.. నేరం చేస్తే శిక్ష తప్పదు



కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మే 9. తేదీ:13.07.2020 నా నీరడి ముత్తన్న (వీఆర్వో, సదాశివనగర్) ఇచ్చిన సమాచారం మేరకు, కామారెడ్డి నుండి నిజామాబాద్ వెళ్ళే నేషనల్ హైవే - 44 రోడ్డులో కల్వర్ట్ కింద గుర్తు తెలియని మగ శవం కనిపించింది. శవం ముఖం నుండి ఛాతివరకు పూర్తిగా ..మిగతా 3లో



## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

# ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేద్దాం

**బాల్కొండ ఆర్ సి మే 7 ప్రజా జ్యోతి** బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ బాల్మూరు వెంకట్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తిరుపతి చైర్మన్ అన్వేష్ రెడ్డి చైర్మన్ ఈరవతి అనిల్ ముత్యాల సునీల్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ఉద్దేశించి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే బలం, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపడుతా, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలే తీసుకెళ్లాలి. మోర్తాడ్ మండల కేంద్రంలోని %=చీదీ% ఫంక్షన్ హాల్ లో జరిగిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కష్టపడి పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. పార్టీ పదవుల కోసం తాను ఎవరి పేరును సిఫార్సు చేయను కష్టపడి పనిచేసిన వారికే పార్టీ పదవులు దక్కుతాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కష్టపడి పని చేస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు ఆయనను ఆదర్శంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తీసుకొని పనిచేయాలి సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు పారదర్శకంగా వ్యవహరిస్తున్నాయి మిగతా నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ కొరకు నిరంతరం కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుంది ఇంట్లో కూర్చుని నేను సీనియర్ని అంటే కుదరదు స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో రాబోతున్నాయి .

## భారత ఆర్మీ, ఆపరేషన్ సింధూర్ ద్వారా పహాల్గామ్ ఉగ్రధాడులకు ప్రతీకారం

**బాల్కొండ ఆర్ సి మే 7 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లో బాల్కొండ బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి గారి ఆదేశానుసారంలి భారత ఆర్మీ, ఆపరేషన్ సింధూర్ ద్వారా పహాల్గామ్ ఉగ్రధాడులకు ప్రతీకారం తీర్చుకున్న సందర్భంగా భీంగల్ మండలం మెండోరా గ్రామంలో పటాకులు పేల్చి, స్వీట్లు పంచి,బైక్ ర్యాలీ చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. సంబరాలను ఉద్దేశించి భీంగల్ మండల బిజెపి అధ్యక్షులు ఆరే రవీందర్



మాట్లాడుతూ కాశ్మీర్లోని పహాల్గంలో యాత్రికులైన హిందువులను మతం నిర్ధారించుకొని చంపిన దుర్ఘటనకు బదులుగా కేంద్ర ప్రభుత్వం మోడీ జీ సర్కార్ అర్ధరాత్రి పూట సైనిక చర్య తీసుకొని పాకిస్తాన్లో గల హిజ్బుల్ ముజాయుద్దీన్, లస్కరే తోయిబర్,స్థావరాలపై మెరుపు దాడి చేసి ఉగ్రవాదులను హతమార్చినందుకు భారత ఆర్మీకి కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలంతా నిలబడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున్ రెడ్డి,శక్తి కేంద్ర ఇన్చార్జ్ గాడి వేణు, భూతూ అధ్యక్షులు వాల్గోట్ బాబూరావు, పార్వతీ శ్రీనివాస్ గౌడ్, తక్కూరి రాము సీనియర్ నాయకులు రామచంద్ర గౌడ్, గంగాధర్, లింబాద్రి, కంఠం శేఖర్,ప్రశాంత్ రాజేశ్వర్,గణేష్,కిషన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# పార్టీ భావజాలం మీద నమ్మకం లేని వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు

**బాల్కొండ ఆర్ సి మే 7 ప్రజా జ్యోతి** బాల్కొండ నియోజకవర్గం పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ బాల్మూర్ వేంకట్ కార్పొరేషన్ చైర్మన్లు మానాలా మోహన్ రెడ్డి, చైర్మన్ ఈరవతి అనిల్ కొట్నాక్ తిరుపతి, అన్వేష్ రెడ్డి మరియు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ల తో కలిసి పాల్గొన్నాను.నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు అందరిని కలుపుకొని పోవాలి.అందరూ మనవారే అన్న భావనతో ఉండాలి. అందరిని కలుపుకొని పోయే విధంగా నాయకుల పని తీరు ఉండాలి. ఈ నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి అని బలంగా కోరుకుంటున్నాను. గత పదేళ్లుగా పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడ్డారు. ఆర్ధికంగా నష్టపోయిన భరించారు. నేను పార్టీ కోసం ఎంతో కష్టపడ్డానో వారు చూశారు. అధికారంలో లేకున్నా పదేళ్ల పార్టీని పట్టుకొని నిలబడ్డారు.గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాం.ఎన్నో కేసులు పెట్టిన వెనక్కి తగ్గలేదు.అటువంటి కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరగాలి. వారికి అన్యాయం, అవమానాలు జరుగుతుంటే నేను చూస్తు ఊరుకోను. తప్పకుండా అండగా ఉంటా. పార్టీ భావజాలాన్ని గౌరవించేవారిని మేము కూడా గౌరవిస్తాం. పార్టీ భావజాలం మీద నమ్మకం లేని వారికి కాంగ్రెస్ పార్టీలో స్థానం లేదు. వారు వెళ్లిపోవచ్చు. కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమే సామాజిక న్యాయం. రాహుల్ గాంధీ సామాజిక న్యాయం జరగాలంటే కులగణన చేయాలని పదే పదే డిమాండ్ చేస్తూ వచ్చారు. బ్రిటీష్ హయాంలో 1931లో కులగణన జరిగింది. తిరిగి కులగణన చేయలేదు. రాహుల్ గాంధీ డిమాండ్ తో ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం కులగణనకు ఒప్పుకుంది. కులగణనతో ఎవరు ఎంతో తెలుస్తుంది. ముఖ్యంగా బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మేము కులగణన చేయలేదు అని రాహుల్ గాంధీ ఒప్పుకున్నారు. అందుకే రాహుల్ గాంధీ బీజేపీ మెడలు వంచి



కులగణనను సాధించారు. రాహుల్ గాంధీ మాట మేరకు ఇక్కడి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణన చేసింది. బీసీలకు 27 శాతం నుంచి 42 శాతానికి రిజర్వేషన్లు పెంచే బిల్లును ఆమోదించింది. కాంగ్రెస్ పార్టీనే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది. కాంగ్రెస్ పార్టీనే తెలంగాణ ఇచ్చింది. పదేళ్లు పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వాలి. పార్టీ కోసం నిలబడిన కార్యకర్తలను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. రాజీవ్ యువవికాసం పథకంలో కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పదేళ్లు అధికార పార్టీని ఎదుర్కొంటూ ఆర్ధికంగా నష్టపోయిన కాంగ్రెస్ పార్టీతోనే నిలబడిన వారిని ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇట్టి కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పహెల్గామ్లలో అమరులైన వారికి అశ్రునివాలులు అర్పించిన ఉపాధ్యాయ సంఘం



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 9:** కామారెడ్డి భారత ప్రభుత్వం కశ్మీర్ లోని పహెల్గామ్ లో పాకిస్తాన్ టెర్రరిస్టు మూకల కాల్పులలో బలైన అమాయక హిందువు బంధువులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన అశ్రునివాలులు అర్పిస్తున్నాం అని జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి అన్నారు. భారత జాతీయ సమైక్యతకు గొడ్డలి పెట్టులా ఉన్న మత ఛాందస వాదుల భారతం పట్టి భారత మాత ఒడిలో స్వేచావాయువులు పీల్చుకునే లా భారత ప్రభుత్వం చేపట్టే ఎలాంటి నిర్ణయం కైన స్వాగతిస్తూ భారత మాతకుసేవ చేసే అవకాశం లో అమరులైన వీర జవాను లకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు భాస్కరా చారి,తగిలేపల్లి భాస్కర్,మధుసూదన్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా దుర్వినియోగంపై ఎస్ఐ హెచ్చరిక

## పాకిస్థాన్‌కు అనుకూలంగా అసత్య పోస్టులపై కఠిన చర్యలు

**రాజంపేట మే 09 (ప్రజా జ్యోతి)** సోషల్ మీడియాలో పాకిస్థాన్‌కు అనుకూలంగా అసత్య పోస్టులు పెట్టిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజంపేట సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) పుష్పరాజ్ హెచ్చరించారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో దేశ భద్రతకు



విఘాతం కలిగించేలా, లేదా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే పోస్టులు గుర్తిస్తే, వాటిని పోస్ట్ చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, పౌరులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజలు సమాజంలో శాంతి, భద్రతలను కాపాడేందుకు సహకరించాలని, దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం ఇవ్వవద్దని ఎస్ఐ పుష్పరాజ్ పిలుపునిచ్చారు.

# గంజాయికి ప్రజలు దూరంగా ఉండాలి

## సాటాపూర్ లో అవగాహన సదస్సు

రెంజల్, మే 07(ప్రజాజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు అమాయక ప్రజలు మాదక ద్రవ్యాలకు,గంజాయికి, డ్రగ్స్ కు బానిసై తమ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటి నివారణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నార్కోటిక్ సిబ్బంది పిలుపునిచ్చారు. నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మాదక ద్రవ్యాల నివారణకై రెంజల్ మండల కేంద్రంలో సాటాపూర్ గ్రామంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కొంతమంది యువత గంజాయికి అలవాటు పడుతున్నారని గంజాయిని విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా గంజాయి విక్రాయిస్తున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎసఐ చంద్రమోహన్,అబ్కారి సిబ్బంది మహేష్, పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశ వనరుల దోపిడీకి వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

## పిడిఎస్యూ-పి వై ఎల్-ఐ ఎఫ్ టీ యూ




**ప్రజాజ్యోతి న్యూస్** దేశంలో ఉన్న వనరుల దోపిడీకి వ్యతిరేకంగా కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వనమాల సత్యం లు పిలుపునిచ్చారు. కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యూ, పి వై ఎల్ ,ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో మార్కండేయ మందిర్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా , ఆదివాసుల హక్కుల కోసం వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడినటువంటి గొప్ప వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. నేడు దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు దేశ వనరులను ఖనిజ సంపదను అప్పగించడానికి ఆపరేషన్ కాగర్ పేరుతో ఆదివాసి బిడ్డలను చంపుతున్నారని, ఆపరేషన్ కాగర్ వెంటనే నిలిపివేయాలని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న విద్య వైద్య వ్యతిరేక విధానాలపై , ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శివకుమార్, రమేష్,మనోజ్, నిఖిల్,భాస్కర్,మల్లికార్జున్, రాజు,ముక్తశ్రీ,శంకర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# కల్తీకల్లుకు ప్రజలు దూరంగా ఉండాలి

### రుద్రూర్ లో అవగాహన సదస్సులో నార్కోటెక్ డీసిపీ రమేష్.

**రుద్రూర్(ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులు అమాయక ప్రజలు కల్తీకల్లుకు, మాదక ద్రవ్యాలకు బానిసై తమ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటి నివారణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నార్కొట్ డిసిపి రమేష్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన మాదక ద్రవ్యాల నివారణకై రుద్రూర్ మండల కేంద్రంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కొంతమంది యువత గంజాయికి అలవాటు పడుతున్నారని గంజాయిని విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ సీఐ ఆర్. కృష్ణ, ఎస్ఐ సాయన్న, రైడ్స్ సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**రాజంపేట మే 9 (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచే లక్ష్యంతో గ్రామ స్వరాజ్య సంస్థ, ఎస్బిఐ బ్యాంకు సౌజన్యంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని రాజంపేట మండల కేంద్రంలో ఏప్రిల్ 15న ప్రారంభించారు. శుక్రవారం ఈ శిక్షణ కేంద్రంలో భాగంగా 25 మంది శిక్షణార్థులకు సబ్సిడీపై కేవలం రూ. 6,500కే కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి శిక్షణార్థులకు కుట్టు మిషన్లను చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని మహిళలు పూర్తిగా వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజా స్వరాజ్య సంస్థ మండల కోఆర్డినేటర్ ఎం. పద్మ, పంచాయతీ కార్యదర్శి అశోక్, మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా




**రెంజల్, మే 09(ప్రజాజ్యోతి ):** నేడు వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించునట్లు వెల్నెస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అసాద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్ లో నూతనంగా ప్రారంభిస్తున్న వెల్నెస్ హాస్పిటల్ కు అవసరమాగు సిబ్బందికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగానే స్టాఫ్ నర్స్, ఓటి టెక్నీషియన్స్, 2డ్ ఏకో టెక్నీషియన్, డ్యూటీ మెడికల్ ఆఫీసర్, ఫిజియోథెరపిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, ఎండోస్కోప్ టెక్నీషియన్, ఆక్సిజన్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, సెక్యూరిటీ ఆఫీసర్స్ మరియు తదితర విభాగాల్లో ఖాళీలు ఉన్నట్లు ఆయన తెలియజేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించు స్థలం రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఖలీల్ వాడి,తేదీ మే 10మరియు 11.సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని హస్పటల్ ఎండీ అసాద్ ఖాన్ తెలియజేస్తూ ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు మరియు ఫార్మసీ చేసినటువంటి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# ‘భూభారతి’ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరపాలి

మొదటి పేజీ తరువాయి...

వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, సాధారణ విచారణలు మాత్రమే జరపాలని, హైకోర్టులో స్టే తొలగిన మీదట, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ఈ నెల 12 నుండి దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియలు చేపట్టి, వారం రోజుల్లో పూర్తి చేయాలని, ఈ నెల 20 వ తేదీ లోపు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని దరఖాస్తుల విచారణ పూర్తి కావాలని రెవెన్యూ బృందాలకు గడువు విధించారు. క్షేత్రస్థాయి విచారణలో జాప్యానికి తావులేకుండా ఇతర మండలాల సర్వేయర్ల కూడా పైలెట్ మండలానికి కేటాయిస్తామని, రెవెన్యూ బృందాలు సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత గడువులోపు దరఖాస్తుల పరిశీలన, విచారణలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ మను, మయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన ఉత్సవాలు

**బాల్కొండ ఆర్ సి మే 7 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లాభీంగల్ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారి ఆరాధన ఉత్సవాలను బ్రహ్మంగారి గుట్ట వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.బస్టాండ్ సమీపంలోని హనుమాన్ ఆలయం నుండి శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి చిత్రపటాన్ని,వెండి పాదుకలను పల్లకిలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు భక్తిశ్రద్ధలతో బ్రహ్మంగారి గుట్ట వద్దకు తీసుకువెళ్లి జండా స్థాపన చేయడం జరిగింది. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు, నైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాగి రఘు,క్యాషియర్ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మనోజ్,ముప్పారపు శ్రీధర్,నిచ్చమొల్ల రాజు, దేవాయి శేఖర్,రాగి రవికుమార్,రాగి ఆనంద్,రాగి బ్రహ్మం,నిచ్చమొల్ల శేఖర్,నిచ్చమొల్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసిన నిందితునికి జీవిత ఖైదు

మొదటి పేజీ తరువాయి...

కుళ్లిపోయి మరణం అనుమానాస్పదంగా ఉంది అని పిర్యాదు చేయడంతో సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగినదనీ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. పరిశోధనలో భాగంగా మృతుని కుటుంబ సభ్యులను, గ్రామస్తులను, ఇతర గ్రామస్తులను విచారించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సాంకేతిక పరిజ్ఞానం మరియు సిసి ఫుటేజ్ ఉపయోగించి గోల్కొండ రవికుమార్ ( రవి ), ( రవీందర్ ) ను నేరస్తునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. మృతుడు అయిన యాడల అలియాస్ మాడల సతీష్, తేదీ 10.07.2020 న రవికుమార్ ఫోను చేసి ఇద్దరం కలుద్దామని చెప్పగా వారిద్దరూ సదాశివ నగర్ లో కలసి వైన్స్ దగ్గరికి వెళ్లి మద్యం కొనుగోలు చేసి సేవిస్తుండు మృతుడు ఇద్దరికీ గొడవ పడడం జరిగిందన్నారు. మృతుడు అతని భార్యను, భార్య బంధువులను నేరస్తుని కూడా తరచుగా తిట్టడంతో అట్టి విషయం మనసులో పెట్టుకొని నేరస్తుడైన గోల్కొండ రవికుమార్ ఎలాగైనా మృతుడు సతీష్ ను చంపాలని మనసులో పెట్టుకొని ఆర్మూర్ వెళ్దామని నమ్మించి మర్కల్ ఎక్స్ రోడ్ వైపుకు వెళుతుండగా కల్వర్టు వద్దకు చేరుకోగానే మృతుడిని కల్వర్టు దగ్గర కూర్చోబెట్టి ఆపై వంతెన పై నుండి తోసి వేయగా మృతుడు వంతెన పైనుండి కింద పడిపోగా గాయాలు అయినవి. వెంటనే నేరస్తుడు రవికుమార్ కిందకు దిగి రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడన్నారు. ఈ విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి సి హెచ్ వి ఆర్ ఆర్ వర ప్రసాద్ ని%శీ%దితునికి జీవిత ఖైదు, 2000 , రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినదన్నారు. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్, యస్ఐ నరేశ్ , (ప్రస్తుత బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్), ప్రస్తుత సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, యస్ఐ రంజిత్. కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాజయ్య, ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సి డి ఓ ఎస్ రాజేశ్, సాయిలు లను అభినందించడం జరిగిందన్నారు..



## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు

**ఆర్మూర్, మే 09ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ , మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో సాయిరాం, పదవి విరమణ తర్వాత ఖాళీ అయిన స్థానంలో కొత్త ఎంపీడీవో గా ఎం బ్రహ్మానందం, బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఆర్మూర్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరిడెంట్ గా విధులు నిర్వహించారు. పనిచేసిన చోటుకే ఎంపీడీవో గా రావడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీడీవో అన్నారు. పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రతి ఒకరికి అందుబాటులో ఉండి పనులు చేస్తానని ఆయన తెలిపారు.



## అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

ఆర్మూర్, మే 09ఆర్ సి( ప్రజాజ్యోతి) ఆర్మూర్, చేసిన అప్పులకు సతమతమై బిక్షపతి,వయసు 65 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా అంకాపూర్ గ్రామంలో నివాసం ఉంటూ వ్యవసాయ కూలిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు.తనకి గతంలో ఉన్న అప్పుల గురించి నిత్యం బాధపడుతూ క్షణికావేశంలో వేప చెట్టుకు నైలాన్ తాడు తోఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని భార్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ, తెలిపారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**నాగిరెడ్డిపేట్,మే9(ప్రజాజ్యోతి)** నాగిరెడ్డీపేట్ మండలంలో పోచారం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజురైనా చెక్కులను శుక్రవారం గ్రామ అధ్యక్షులు కిరణ్ పంపిణీ చేశారు.పోచారం గ్రామంలో లబ్ధిదారులు కలాలి యాదగౌడ్ కి రూ.33వేలు,ఒంటరి రాధాకి రూ.34వేలు,చేగురి గంగమణికి రూ.16,500 చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు.గ్రామ అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**రాజంపేట మే 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అంకురార్పణ కార్యక్రమంతో ఉత్సవాలు ఆరంభం కాగా, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం, మే 10న హెూమం, కల్యాణోత్సవం జరగనుండగా, మే 11న విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 12న పూర్ణాహుతి, రథోత్సవం ఘనంగా జరుగనుంది. అలాగే, మే 13న చక్రేశ్వర స్వామి ఊరేగింపు భక్తులను ఆకట్టుకోనుంది. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించడంతో పాటు, సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించనున్నాయి. ఈ కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, స్థానిక అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం, ఉత్సవాల్లో పాల్గొని ఆశీస్సులు పొందేందుకు ఆసక్తి చూపుతున్నారు.







## ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

**ఎల్లారెడ్డి మే- 9 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను తెలంగాణ టీచర్స్ యూనియన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ ముజిబొద్దీన్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మండల కొట్టాల్ గ్రామ పాఠశాల ఆవరణలో మెగా పి.టి.యం. సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ముజిబొద్దీన్ మాట్లాడుతూ గ్రామంలోని 5 నుండి 14 ఏండ్ల వయస్సు గల పిల్లలందరు బడిలో చదువుకోవాలని, 5 ఏండ్లు దాటిన పిల్లలను ప్రభుత్వ బడిలో 1వ తరగతిలో చేర్పించాలన్నారు. 5వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను 6వ తరగతిలో అడ్మిషన్ చేయాలని కోరారు. బాలికల విద్య కుటుంబాలకు పునాది లాంటిదని, గ్రామం నుండి చదివి పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులైన వారికి డిగ్రీ లో చదివించాలని అన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన బోదాస్ లావణ్య (513), బోదాస్ స్నేహ (509), ద్యావల్ల శ్రీలత ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణులైన దేవికృప విద్యార్థినులకు టి.టి.యు. ఆధ్వర్యంలో పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమములో మాజీ వార్డు మెంబరు బోదాస్ సాయిరాం, గ్రామ పెద్దలు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప పడి పూజ

**ఎల్లారెడ్డి, మే 9,(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో, గురువారం రాత్రి అయ్యప్ప స్వామి జన్మదినం పురస్కరించుకుని, పడిపూజను అయ్యప్ప సేవాసమితి వారిచే ఘనంగా నిర్వహించారు. ప్రతి నెల పాల్గుణ మాసం ఉత్తర నక్షత్రం ప్రకారం స్వామి వారి జన్మదినం జరపడం జరుగుతోందని, ఆలయ పూజారి ముత్యాల శ్రీనివాస్ రావు తెలిపారు. గురు స్వామి ముదిగొండ చంద్రం స్వామి స్వంతంగా అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ కుమార్, ప్రభుత్వ ఉపాద్యాయులు నాగరాజు , వ్యాపార వేత్త చందు లచే స్వామి వారి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించారు. అభిషేకాలు చేస్తున్న సమయంలో బాచేపల్లి నుంచి వచ్చిన భక్త బృందంచే అయ్యప్ప భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం పదునెట్టుంబడి పడిని కర్పూరంతో వెలిగించి, హారతులు ఇచ్చి, పూజలు ముగించారు. అనంతరం భక్తులకు శాస్త్ర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాథ్, గౌరవ అధ్యక్షులు ముదిగొండ చంద్రం స్వామి, అయ్యప్ప భక్తులు బొందుగుల నాగేశ్వర్ రావు, డాక్టర్ సాయిలు, శ్రీనివాస్ గౌడ్, తరుణ్, సాయిరెడ్డి, భీం రెడ్డి, భూపాల్ , ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, తాండూర్, బాచేపల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నర్సింగ్ డే సందర్భంగా

# రక్తదానం

**రామారెడ్డి ప్రజా జ్యోతి (మే 09)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఔట్సోర్స్ గా పనిచేస్తున్న రామ్ చంద్రం నర్సింగ్ డే సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో రక్తం మనిషి మనుగడకు అవసరమని ఈ యొక్క రక్తాన్ని ప్రతి ఒక్క వ్యక్తి మానవతా దృక్పథంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు.

